ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 16.06.2024 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్ లో కొత్తగా నిర్మించిన 'ప్రేరణ స్థల్'ను ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్కర్ ఈరోజు ప్రారంభిస్తారు.
2. పీఎం-కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద ప్రధానమంత్రి నరేంద్రమోదీ - మంగళవారం నాడు రైతుల ఖాతాలకు - దాదాపు 20 వేల కోట్ల రూపాయలను బదిలీ చేస్తారని - కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు.
3. నేర న్యాయ వ్యవస్థ నిర్వహణలో భారత ప్రగతి మార్గం శీర్షికన కేంద్ర ప్రభుత్వం ఈరోజు కోల్ కతాలో ఒక సదస్సును నిర్వహిస్తున్నట్టు కేంద్ర న్యాయ శాఖ తెలిపింది.
4. టెన్నిస్‌లో భారత అగ్రశ్రేణి ఆటగాడు సుమిత్ నాగల్ – నిన్న జరిగిన పెరుగియా ఛాలెంజర్ పోటీలో - స్పెయిన్‌కు చెందిన - బెర్నాబే జపాటా మిరాల్లెస్ పై విజయం సాధించి ఫైనల్‌కు చేరుకున్నారు.

---------

**VP-PRERNA STHAL**

పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్ లో కొత్తగా నిర్మించిన 'ప్రేరణ స్థల్'ను ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్కర్ ఈరోజు ప్రారంభిస్తారు. లోకసభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ ఉపాధ్యక్షులు హరివంశ్ నారాయణ్ సింగ్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రభృతులు ఈ ప్రారంభోత్సవానికి హాజరవుతారు. ఈ కార్యక్రమానికి రాజ్యసభ, లోక్‌సభ సభ్యులందరినీ కూడా ఆహ్వానించారు. పార్లమెంట్ హౌస్ సముదాయం లోపల ఒకే చోట గొప్ప

నాయకులు, స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలను చూడటానికి, నివాళులు అర్పించడానికి - ప్రముఖులు, ఇతర సందర్శకుల సౌకర్యార్థం ఈ 'ప్రేరణ స్థల్' ను నిర్మించారు. ఈ మహనీయుల జీవిత విశేషాలను, సందర్శకులకు కొత్త టెక్నాలజీ ద్వారా అందుబాటులోకి తెచ్చేందుకు, వారి నుంచి స్ఫూర్తి పొందేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. 'ప్రేరణ స్థల్' వద్ద ఉన్న విగ్రహాల చుట్టూ పచ్చిక బయళ్ళు, తోటలను పెంచారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో 'శిలాపత్' ఆవిష్కరణ అనంతరం, ప్రముఖులు - అక్కడి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తారు.

- NSD

**AGRI- SHIVRAJ**

పీఎం-కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద ప్రధానమంత్రి నరేంద్రమోదీ - మంగళవారం నాడు వారణాసి నుంచి 9 కోట్ల 3 లక్షల మంది రైతుల ఖాతాలకు దాదాపు 20 వేల కోట్ల రూపాయలను బదిలీ చేస్తారని - కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ చౌహాన్.. గత పదేళ్లలో ఇప్పటివరకు 11 కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి 3 లక్షల కోట్ల రూపాయలు బదిలీ చేశామని చెప్పారు. మంగళవారం జరిగే కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా తాను అందరు ముఖ్యమంత్రులకు లేఖలు రాసినట్లు చౌహాన్ తెలిపారు. గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖల మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత రైతుల సంక్షేమానికి సంబంధించిన ప్రతి ముఖ్యమైన అంశంపై మంత్రిత్వ శాఖ అధికారులతో చర్చించి, పని చేస్తున్నట్లు ఆయన వివరించారు. కొత్త ప్రభుత్వం వంద రోజుల ప్రణాళిక కింద తన మంత్రిత్వ శాఖకు సంబంధించిన పని ప్రణాళికను కూడా తాను సమీక్షించానని చౌహాన్ తెలిపారు.

- NSD

**GOVT - THREE NEW LAWS**

నేర న్యాయ వ్యవస్థ పాలనలో భారత్ ప్రగతిపథం శీర్షికన కేంద్ర ప్రభుత్వం ఈరోజు కోల్ కతాలో

ఒక సదస్సును నిర్వహిస్తున్నట్టు కేంద్ర న్యాయ, చట్ట మంత్రిత్వశాఖ తెలిపింది. వచ్చేనెల 1 వ తేదీ నుంచి అమలులోకి రానున్న భారతీయ న్యాయ సంహిత 2023, భారతీయ నాగరిక సురక్షా సంహిత, భారతీయ సాక్ష్యా అధినియమ్ లకు సంబంధించి ఈ సదస్సు జరుగుతుంది. ఈ సందర్భంగా ప్రశ్నోత్తరాల సమావేశం కూడా జరుగుతుంది. గత సంవత్సరం డిసెంబర్ లో ఈ చట్టాలకు రాష్ట్రపతి ఆమోద ముద్ర వేసిన సంగతి తెలిసిందే. కాగా, వచ్చే నెల 1వ తేది నుంచి ఈ చట్టాలు అమలులోకి వస్తాయి. ఈ చట్టాల గురించి ప్రజలలో అవగాహన పెంచేందుకు న్యూ ఢిల్లీ, గౌహతి లలో న్యాయశాఖ - రెండు భారీ మహా సభలు నిర్వహించిందని మంత్రిత్వ శాఖ తెలిపింది.

- NSD

## HM-HIGH LEVEL MEETING

జమ్మూకశ్మీర్‌లో శాంతిభద్రతలు, అమర్‌నాథ్ యాత్రకు సంసిద్ధతపై సమీక్షించేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు అత్యున్నత స్థాయి సమావేశం నిర్వహిస్తారు. ఈ సమావేశానికి జమ్ము కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, కేంద్ర హోం కార్యదర్శి, సైనిక, పోలీసు , జమ్ము కాశ్మీర్ పరిపాలనా యంత్రాంగం సీనియర్ అధికారులు, ప్రభృతులు హాజరవుతారు. శుక్రవారం న్యూఢిల్లీలో హోం మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులతో జరిగిన సమావేశంలో అమిత్ షా జమ్మూ కాశ్మీర్ భద్రతా పరిస్థితిని సమీక్షించారు.

- NSD

## PM-SMRITIVAN UNESCO

గుజరాత్‌లోని భుజ్‌లో గల స్మృతివన్ భూకంప స్మారక మ్యూజియం ప్రపంచ యునెస్కో ప్రిక్స్ వెర్సయిల్స్ మ్యూజియమ్స్ – 2024కు ఎంపికకు కావడం పట్ల - ప్రధానమంత్రి నరేంద్రమోదీ హర్షం వ్యక్తం చేశారు. 2001లో సంభవించిన తీవ్ర భూకంపంలో మరణించినవారికి ఈ ఎంపిక ఒక నివాళి వంటిదని సామాజిక మాధ్యమ పోస్టులో మోదీ పేర్కొన్నారు. హోంమంత్రి అమిత్

షా కూడా - ప్రిక్స్ వెర్సయిల్స్ మ్యూజియమ్స్ 2024 ఎంపికలో స్మృతివన్ ను చేర్చడం వల్ల ఈ భూకంపంలో ప్రాణాలో కోల్పోయినవారి జ్ఞాపకాలను ప్రపంచవ్యాప్తంగా తెలియచేయవచ్చని అమిత్ షా సామాజిక మాధ్యమ పోస్టులో తెలిపారు.

గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మాట్లాడుతూ - యునెస్కోలో ఏటా ప్రకటించే ఆర్కిటెక్చర్, డిజైన్ రంగంలో ప్రతిష్టాత్మకమైన ప్రిక్స్ వెర్సయిల్స్ అవార్డు కింద ప్రపంచంలోని అత్యంత అందమైన ఏడు మ్యూజియంల జాబితాలో ఈ స్మృతివన్ భూకంప స్మారక మ్యూజియం స్థానం పొందడం గర్వంగా వుందన్నారు. స్థానిక సంస్కృతి, ప్రకృతి పరిరక్షణకు సంబంధించి తొలిసారిగా భారతదేశంలోని ఒక మ్యూజియం ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందడం గుజరాత్‌కు గర్వకారణమని భూపేంద్ర పటేల్ సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు.

- NSD

## TENNIS-PERUGIA CHALLENGER

టెన్నిస్‌లో భారత అగ్రశ్రేణి ఆటగాడు సుమిత్ నాగల్ – నిన్న జరిగిన పెరుగియా ఛాలెంజర్ పోటీలో - మాజీ ప్రపంచ 37వ ర్యాంకర్, స్పెయిన్‌కు చెందిన - బెర్నాబే జపాటా మిరాల్లెస్ పై విజయం సాధించి ఫైనల్‌కు చేరుకున్నారు. ఫైనల్‌లో ఇటలీకి చెందిన లూసియానో దర్దేరీ, జర్మనీకి చెందిన డేనియల్ ఆల్ట్ మైర్‌ల తో – సుమిత్ నాగల్ తలపడతాడు. ఇదిలా ఉండగా, డబుల్స్ ఫైనల్‌లో భారత్‌కు చెందిన ఎన్ శ్రీరామ్ బాలాజీ, అతని జర్మనీ భాగస్వామి ఆండ్రీ బెగెమాన్‌లు - టాప్-సీడ్, అర్జెంటీనాకు చెందిన గైడో ఆండ్రియోజ్జి, మెక్సికోకు చెందిన మిగ్యుల్ ఏంజెల్ రెయెస్-వరెలా చేతిలో ఓడిపోయారు.

- NSD

## REV. IMD

వేడి గాలులు కారణంగా ఈరోజు వాయువ్య, మధ్య , తూర్పు భారతదేశంలో వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్, రెడ్ వార్నింగ్ లను జారీ చేసింది. ఉత్తరప్రదేశ్, పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, బీహార్, జార్ఖండ్ రాష్ట్రాల్లో వచ్చే 2 రోజులపాటు వేడి గాలులు పరిస్థితులు ఉంటాయని

వాతావరణ శాఖ తెలిపింది. హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్‌లలో ఈ నెల 18వ తేదీ వరకు ఇలాంటి పరిస్థితులు నెలకొంటాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాలలో గరిష్ట ఉష్ణోగ్రతలలో గణనీయమైన మార్పులు ఉండవు. ఇదిలా ఉండగా, రాబోయే 6 రోజుల్లో ఈశాన్య భారతం, పశ్చిమ బెంగాల్‌లలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. రాబోయే 4 రోజుల్లో గోవా, మహారాష్ట్రలలో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. దక్షిణ భారతదేశంలో ఈ వాతావరణ పరిస్థితులు రాబోయే 5 రోజుల్లో కర్ణాటక, కేరళ, లక్షద్వీప్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, పుదుచ్చేరి, అండమాన్- నికోబార్ దీవులలో కొనసాగుతాయి.

**TENNIS-PERUGIA CHALLENGER**

In Tennis, Sumit Nagal, India's top ranked player, advanced to the final of the  Perugia Challenger after a hard fought victory over Spain's Bernabe Zapata Miralles, a former World No. 37, yesterday. In the final, Nagal will take on the winner of Luciano Darderi of Italy and Germany's Daniel Altmaier. Meanwhile in the doubles final, India's N Sriram Balaji and his German partner Andre Begemann lost to top-seeded Argentina's Guido Andreozzi and Miguel Angel Reyes-Varela of Mexico.  The 26-year-old, currently ranked a career-high 77 in the world, faced a tough challenge in the first set but managed to prevail in the tie-breaker. Nagal's victory marked his ninth consecutive win since the start of the Heilbronn Challenger in Germany, which he won earlier this month. He remains in contention for a second straight Challenger title, which would help him move closer to the top-50 ranking. Earlier this year, Nagal won the Chennai Challenger, ollowing a historic second-round appearance at the Australian Open. In the doubles final, India's N Sriram Balaji and his German partner Andre Begemann were defeated by top seeded Guido Andreozzi of Argentina and Miguel Angel Reyes-Varela of Mexico.

**VP-PRERNA STHAL**

Vice President and Chairman of Rajya Sabha, Jagdeep Dhankhar will inaugurate the newly constructed 'Prerna Sthal' in the Parliament House complex today. Speaker of Lok Sabha Om Birla, Deputy Chairman of Rajya Sabha Harivansh Narayan Singh and Minister of Parliamentary Affairs Kiren Rijiju will also attend the inauguration. All the Members of Rajya Sabha and Lok Sabha have also been invited to the programme. The 'Prerna Sthal' has been built in a way to ensure convenience of dignitaries and other visitors who will be able to see and pay tributes to the statues of great leaders and freedom fighters at one place inside the Parliament House Complex. An action plan has been made to make the life stories and messages of these great personalities available to the visitors through new technology so that they could get inspiration from them. Lawns and gardens have been laid around the Statues at 'Prerna Sthal'. Here, dignitaries and visitors will be able to easily pay their tributes to them and also take inspiration from their lives through QR code. After the unveiling of the 'Shilapatt' during the inauguration programme, dignitaries will offer floral tributes to the Statues.

**PM-SMRITIVAN UNESCO**

Prime Minister Narendra Modi has expressed delight over the Smritivan Earthquake Memorial Museum in Bhuj, Gujarat making it to World Selection for the UNESCO Prix Versailles Museums 2024. In a social media post, Mr. Modi said that Smritivan in Kutch is a tribute to the lives lost in the tragic Earthquake of 2001. He said that it is a reminder of human resilience and courage as well. Home Minister Amit Shah also hailed the achievement as a touching moment for India. In a social media post, Mr. Shah said that the inclusion of Smritivan in the World Selection for the Prix Versailles Museums 2024 will spread the fragrance of the memories of the lost lives, worldwide. Meanwhile, Gujarat Chief Minister Bhupendra Patel also expressed pride as the Museum has been placed in the list of the seven most beautiful museums in the world under the prestigious Prix Versailles Award in the field of architecture and design announced annually at UNESCO. In a social media post, he said that it is a matter of pride for

Gujarat that for the first time a museum in India has received global recognition for its expression of local culture and nature conservation.

The "World's Most Beautiful" Achievements recognition, granted by the Prix Versailles highlights the primary role of the Laureates in beautifying and improving the living environment. These achievements, awarded each year by the Prix Versailles are examples presented to the world as signs of exceptional architecture and design.

**REV. IMD WEATHER**

India Meteorological Department (IMD) has issued orange alert and red warning over North-West, Central and East India today due to the on-going heatwave conditions. The IMD said that heatwave to severe heatwave conditions will prevail over parts of Uttar Pradesh, Punjab, Haryana, Chandigarh, Delhi, Bihar and Jharkhand for the next 2 days. Similar conditions will prevail over Himachal Pradesh, Rajasthan, Madhya Pradesh, Chhattisgarh and Uttarakhand till the 18$^{th}$ of this month. No significant change in maximum temperatures is expected over rest of the country.

Meanwhile, the IMD has predicted heavy to very heavy rainfall over North-East India and West Bengal during the next 6 days. The weather agency added that light to moderate rainfall with thunderstorm, lightning and gusty winds upto 40 kilometers per hour will prevail over Goa and Maharashtra during the next 4 days. In South India, these weather conditions will continue over Karnataka, Kerala, Lakshadweep, Andhra Pradesh, Telangana, Tamil Nadu, Puducherry and Andaman and Nicobar Islands during the next 5 days.

**HM-HIGH LEVEL MEETING**

Union Home Minister Amit Shah will chair a High Level meeting today to review security situation in Jammu and Kashmir and preparedness for Amarnath Yatra. The meeting will be attended by J&K Lieutenant Governor Manoj Sinha, National Security Advisor Ajit Doval, Union Home Secretary, senior officers from Army, Police, J&K administration and

others. Mr. Shah reviewed Jammu and Kashmir security situation in a meeting with senior officers of Ministry of Home Affairs in New Delhi on Friday.

**GOVT - THREE NEW LAWS**

Government will organise a conference titled India's Progressive Path in the Administration of Criminal Justice System in Kolkata today. Law and Justice Ministry said, the Conference aims at bringing out the salient features of the three new criminal laws - The Bharatiya Nyaya Sanhita 2023, The Bharatiya Nagarik Suraksha Sanhita and The Bharatiya Sakshya Adhiniyam, 2023 through interactions and question and answer sessions. In December last year, the President gave assent to these three laws and it will come to effect from 1st of next month. The Ministry said, over the last two months, the Department of Legal Affairs, has organised two major conferences at New Delhi and Guwahati to generate awareness about these new laws, particularly amongst the stakeholders, legal fraternity, law enforcement agencies, academia and students of law, besides citizens.

**AGRI- SHIVRAJ**

Union Minister for Rural Development and Agriculture and Farmers Welfare Shivraj Singh Chouhan has said that Prime Minister Narendra Modi will transfer around 20 thousand crore rupees in Nine crore three lakh farmers' account on Tuesday from Varanasi under the PM-Kisan Samman Nidhi Scheme. Briefing the media in New Delhi, Mr. Chouhan said that three lakh crore rupees have been transferred in 11 crore farmers' accounts so far in the last ten years.

**[SB- Shivraj Singh Chouhan]**

https://x.com/OfficeofSSC/status/1801853458414506495

Mr. Chouhan said that he has written letters to all Chief Minister to join the Prime Minister's event on Tuesday. He highlighted that after assuming charge as Rural

Development and Agriculture and Farmers Welfare Minister, he has discussed with officials of the ministry and working on every important issue related to the welfare of farmers. Mr. Chouhan said that he has also reviewed the work plan for his ministry under the hundred days plan of the New Government. The Minister further added that he has to take every problem seriously, and if there is a need to change the rules and regulations of the scheme, then amendments will be executed.

**CB/RAHISUDDIEN/0434**